# మానవుడు

మాదిరాజు లక్ష్మీనరసింహారావు

వేణు సెంట్రల్ జైలు రాతి గోడలను వదిలి విశాల ప్రపంచంలోకి మళ్ళీ అడుగు పెట్టాడు. ప్రకృతి సౌందర్యం అతని కన్ను మిరుమిట్లు కొలిపేలా చేసింది. ఆ నీలాకాశం వైపు ఒకసారి చూసి తృప్తిగా గాలి వదిలాడు.

సాయంత్రం ఐదు గంటలయింది.

గోదావరి తల్లి చల్లగాలి రాజమండ్రి పుర వాసులను ఆహ్లాద పరుస్తోంది. జైలులో చీకటి గోడలమధ్య గాలి సంగతి యెరుగని అతని శరీరం ఆ చల్లని గాలికి ఆహ్లాదపూరితమయింది.

జేబులోకి చూసుకున్నాడు. పదిహేను పనిరూపాయల కాగితాలున్నాయి. అతని సంవత్సరం కష్టం ఆ బంధిఖానాలో.

రాజమండ్రి రోడ్లమీద చల్లగాలికి విహ రిస్తున్న వేణు మనస్సు అప్పటికి సుమారు ఒక సంవత్సరం క్రిందట జరిగిన సంఘటన గుర్తుకు రాసాగింది.

'...అమ్మగారు ప్రసవించటం చాలాకష్టం బాబు హాస్పటల్‌లో చేర్పించటం అవసరం' అని మంత్రసాని మంగమ్మ సలహా యిచ్చింది వేణుకు.

వేణు భార్య కమల ప్రసవించేరోజులు. భార్యకు పుట్టింటివైపు వారెవరూలేరు ఆమె, తల్లి తండ్రి చిన్నతనంలోనే చనిపోయ్యారు. చిన్నప్పటినుంచి ఆమె మేనమామ పెంచిపెళ్లి చేశాడు. కమలను వేణుచేతిలో పెట్టిన కొలది కాలానికే ఆయన యీ లోకాన్ని శాశ్వతంగా వదిలి పెట్టాడు. దాంతో కమలకు ఉన్న నా అన్న వ్యక్తిపోయెసరికి ఆమెకు యీలోకంలో వేణుతప్ప యింకెవరూ లేకుండాపోయ్యారు.

దాదాపు వేణు సంగతికూడా అంతే. ఒక బట్టలకు కొట్టులో నెలకు డెబ్భైరూపాయల జీతంమీద గుమాస్తాగా ఉంటున్నాడు. ఆ విజయవాడ మహాపట్టణంలో డెబ్భైరూపా యలు యేమూలకు? కాని కమల పొదుపరితనం వలన మాట మంచితనంవలన వేణు సంసారం మహాసముద్రంలో పడవలాగా ప్రయాణిస్తోంది.

కమలను హాస్పటల్‌లో చేర్పించాలన్నది వేణుకు పెద్ద సమస్య అయింది. నగరంలో ప్రభుత్వ హాస్పటల్ ఉందని పేరేగాని సామా న్యులకు అందుబాటులో లేదు. అదీగాక యీ మధ్య యే ఊర్లోనో ఒక ప్రభుత్వ హాస్ప టల్లో 'ఒక కుక్క పిల్ల మంచంమీద ఉన్న పసి పిల్లను నోటకఱచుకు పోయింది' అని వార్త చదివిన దగ్గరనుండి అతని మనస్సులో కలవరం యెక్కువైంది. అందుకని కమలను ప్రైవేటు నర్సింగ్ హోమ్‌లో చేర్పించాలనుకున్నాడు. అదీగాక యిది కమలకు తొలికాన్పు.

వేణు యెట్లాగో తంటాలు పడి నూరు రూపాయలు అప్పు సంపాదించి కమలను నర్సింగ్ హోమ్‌లో చేర్పించాడు. ఆ నర్సింగ్ హోమ్ ఒక లేడీ డాక్టరుది. ఆమె డాక్టరుగా మంచి పేరు సంపాదించింది. పెద్ద పెద్ద ఆపరేషన్స్ సైతం చిటికెలో చేస్తుందట. అసలు ఆపరేషన్స్‌కు ఆమెకి పెట్టింది పేరట.

కమలకు నర్సింగ్ హోమ్‌లో తోడుగా ఉండటానికి తన ప్రక్కయింటి వాళ్ళ పదేళ్ళ అమ్మాయిని ఉంచాడు. యేమైనా అవసరం వస్తే తనకు కబురు చేయమనిచెప్పి తను షాపుకు వెళ్లాడు.

ఉదయం పది గంటలయింది.

యింతలో వేణుకు నర్సింగ్ హోమ్ నుంచి కబురు వచ్చింది.

ఆదుర్దాగా వేణు నర్సింగ్ హోమ్‌కు పరు గెత్తాడు. '... ప్రసవించటం కష్టంట. ఆప రేషన్ చేస్తే గాని లాభం లేదట' అని నర్సు డాక్టర్‌గారు చెప్పమన్నారని వేణుకు చెప్పింది.

'అట్లాగే ఆపరేషన్ చెయ్యండి' అని జవాబు చెప్పాడు వేణు.

'ఆపరేషన్ ఫీజు మూడువందలవుతుంది. డబ్బు ముందు చెల్లిస్తేనే గాని ఆపరేషన్ చెయ్యరు. యీ సంగతి నాలుగు గంటల లోపల తెలియపరచండి. రాత్రి లోపల ఆప రేషన్ చెయ్యకపోతే తల్లి ప్రాణానికే ముప్పు కలుగుతుంది.' అని ఆ నర్సు చెప్పి తన పనిమీద వెళ్లిపోయింది.

ఆ నర్సు వెళ్లిన దిక్కుగా వేణు దిగాలుపడి చూశాడు. 'మూడు వందలు' కావాలి. మూడువందల రూపాయలు తన కిప్పుడు యెవ రిస్తారు? వేణుకు అది భరించరాని సమస్య అయింది. అది ఆ రోజు సమస్య కాదు, అతని యావజ్జీవిత సమస్య. తను నమ్మిన అర్ధాంగి ప్రాణ సమస్య. యింతకు ముందు నూరు రూపాయల అప్పే అతి కష్టం మీద దొరికింది. మళ్లీ యిదొకటి యిప్పుడు అప్పు యిచ్చేవారు కూడా యెవరూ లేరు. వస్తువులు అమ్మి లెద్దామన్నా అమ్మదగ్గ వస్తు వులు కూడా యేమీ లేవు.

ఆలోచనలతో షాపుకు చేరాడు.

అంతా నిశబ్దం.

గడియారం టక్కు టిక్కుమని శబ్దం చేస్తోంది. వేణు మనస్సు రకరకాల ఆలోచనలతో నిండి పోసాగింది. గడియారం మూడు గంటలు కొట్టింది యెవరితో తనకు పని లేనట్లు.

వేణు భయంతో కంపించసాగాడు. అతని అందమైన భార్య ముఖం దీనంగా అతని కళ్ల ముందు ప్రత్యక్షమవసాగింది. ఆలోచనలతో మొద్దుబారిన అతని మెదడులో ఒక ఆలోచన తళుక్కున మెరిసింది. ఆలోచన రాగానే మొదట భయం వేసింది. కాని అతని భార్య దీనమైన ముఖం అతని కళ్లముందు గోచరించే

సరికి ధైర్యం తెచ్చుకున్నాడు. సేట్ కూర్చునే సీటు వైపు చూశాడు. అది ఖాళీగా ఉంది. పక్కనే గల్లాపెట్టెకు తాళం చెవులు డాం ట్లోనే అమర్చిఉన్నాయి. చుట్టూ చూశాడు. తోటి గుమాస్తా లందరూ యెవరి పనులలో వారు నిమగ్నులై ఉన్నారు. తన వంక యెవరూ చూడటం లేదని నిర్ధారణ చేసుకొని వణుకుతున్న కాళ్లతో గల్లాపెట్టె దగ్గరకు చేరాడు. వణుకుతున్న చేతుల్తో నెమ్మదిగా తాళం తీసి మూడు పెద్ద నోట్లు జేబులో త్వర త్వరగా కుక్కుకొని తన చోటికి వచ్చేశాడు.

శరీరం అంతా చెమటలు కారసాగాయి. చెమటకు గుడ్డలన్నీ తడిసిపోతున్నట్లనిపించేది. పెదవులు భయంతో వణకసాగాయి ఇప్పుడే బయటకు వెళ్ళి వస్తానని తోటి గుమాస్తా శంక రంతో చెప్పి ఆ మళ్లీ పంగిరి మీదనుంచి బయటకు పడ్డాడు.

మానవ జీవితంలో అందరూ అవినీతికి పాల్పడడానికి ముఖ్యకారణం దారిద్ర్యం. వేణు ప్రస్తుతం అవినీతికి పాల్పడ్డాడు,

త్వరత్వరగా నర్సింగ్ హోమ్‌కు పరుగెత్తాడు. వేణు వెళ్లేసరికి డాక్టర్ యెక్కడికో బయలు దేరబోతోంది. వేణు మూడు వందలు సమ ర్పించాడు. యీ విషయం సేట్‌కు చెప్పి బ్రతిమాలుకొని వాయిదాల మీద డబ్బు చెల్లిం చాలని నిశ్చయించుకొని వరండాలో కుర్చీలో కూర్చున్నాడు.

ఆపరేషన్ మొదలు పెట్టారు

వేణు మదిలో కుండీగుండాలు తిరుగుతున్న ట్లనిపించింది. భారమంతా భగవంతుని మీద వేసి కూర్చున్నాడు.

ఆరు గంటలయింది. చీకటి నలుమూలలా అలుముకోసాగింది. భాస్కరుని అసమానంలా వీధులన్నీ విద్యుచ్ఛక్తి కాంతితో వెలుగు తున్నాయి. కాని వేణు మనస్సు మాత్రం వెలుగు చీకటిల మధ్య ఊగిసలాడుతోంది

... నిమిషాలు గడవ సాగాయి.

ఆపరేషన్ జయప్రదంగా ముగిసింది. మగ పిల్లవాడు కలిగాడు. ఆ వార్త వేణు చెవిని పడేసరికి ఆనందంతో ఉబ్బి పోయాడు. తనిప్పుడు తండ్రి అయ్యాడు

ఒక గంట దాకా తల్లిని బిడ్డను చూడటానికి వీలు లేదన్నారు.

ఉదయంనుంచి అన్నపానాలు లేకపోవటం వలన వేణు శరీరం నీరసంగా ఉంది. హోటల్లో కాఫీ త్రాగుదామని బయలుదేరాడు. హాస్పి టల్ గేటు దాటాడు.

యెదురుగ్గా వస్తున్న పోలీసు వాన్ లైట్లు వేణు మీద పడ్డాయి. పోలీసులు వేణు చేతికి బేడీలు తగిలించి తీసుకుపోయారు. వేణుమీద దొంగతనం నేరం మోపబడింది.

'తనజీతంలో వాయిదాలమీద తీర్చుకుంటా నని వేణు యెంత మొరపెట్టుకున్నా ఆ సేట్ రాతి గుండె కరుగలేదు. ఆ మాటలలోని దుఃఖము, అతని బాధ ఆ ధన పిశాచపు హృదయానికి అర్థంలేదు. ఆ సేట్‌కు వేణు ఘోర నేరస్తుడుగా కనిపించాడు. కాని తను దొంగ లెక్కలతో ప్రజలనూ, ప్రభు త్వాన్ని మోసం చేయటం నేరమనిపించలేదు. అది అతని దృష్టిలో నేరం కాని ఉండవచ్చు.

కోర్టులో వేణు కేసు విచారణ జరిగింది. కోర్టువారు ఒకసంవత్సరం కఠినశిక్ష విధించారు.

భార్యా పిల్లల సంగతి తెలియక ఆ నాలుగు రాతి గోడలమధ్య విలపించే ఆవేదన ఆ రాతి గోడలు కరుగలేదు. ఆ జైలు తలుపులు తెలియమకోనలేదు.

సంవత్సరం గడిచింది. వేణు శిక్షాకాలం పూర్తి అయింది. యీ విశాల ప్రపంచంలోకి మళ్ళీ అడుగుపెట్టాడు...'

వెనక కారు హార్న్ మోతలో తిరిగి వేణు ఆలోచనలకు స్వస్తి చెప్పి లోకంలోకి వచ్చాడు. యెదురుగ్గా చూశాడు. ఒక బట్టలషాపు బోర్డు కనపడింది. యింకా సంక్రాంతి పండుగ మూడు రోజులుందని గుర్తుకు వచ్చింది. యేదో మనసులో ఆలోచించుకొని షాపులోకి అడుగుపెట్టాడు. భార్యకు, కొడుక్కి తనకూ బట్టలు తీసుకున్నాడు యాభైరూపాయలు బిల్లు అయింది బట్టల పాకెట్ చేతిలో పుచ్చుకొని రైల్వేస్టేషన్ వైపుకు నడవసాగాడు

సాయంత్రం ఆరున్నరయింది. విద్యుద్దీపా లతో రాజమండ్రీ పట్టణపు రోడ్లు వింత కాంతితో మెరిసిపోతున్నాయి. వేణు స్టేష న్‌కువెళ్ళి కనుక్కుంటే విజయవాడకు రైలు పది గంటలకని తెలిసింది.

వేణు మళ్లీ ఊళ్లోకి వెళ్ళి హోటల్లో భోజ నం ముగించుకొని స్టేషన్‌కు వచ్చాడు. బుకింగ్ యింకా తెరవలేదు. యేమీ తోచక రైలు స్టేషన్ బయట చల్లటి గాలి పీలుస్తూ పచార్లు చేయసాగాడు. వేణు శరీరం కొద్దిగా బద్ధకంగా ఉన్నట్లనిపించింది. నిద్ర రాసాగింది.

తొమ్మిది గంటలు కొట్టింది దగ్గరలోనేఉన్న టవర్ క్లాక్.

బుకింగ్ తెరిచారు.

తను నాగా నిద్రపోయి యెన్ని రోజు లైంగో. యిప్పుడు రైల్లో నంచోవటానికే చోటుండదు. పోడు రైల్వే టిక్కెట్టు తీసి కొన్నా ఖాళీ ఉండదు కూర్చోవటానికి. సెకండ్ క్లాస్ టిక్కెట్టు తీసికుంటే? అతని ఆలోచనకు అతనికే నవ్వొచ్చింది. అయినా తనకు సెకండ్ క్లాసెందుకు మింగ మెతుకు లేదు మీసాలకు సంపెంగ నూనె' సామెత లాగుంది. అని అనుకొని థర్డ్ క్లాస్ టిక్కెట్టు తీసికుందామనుకుంటూనే అప్రయత్నంగా సెకండ్ క్లాస్ టిక్కెట్టు తీసుకున్నాడు.

మానవునికి ఊహాలు విచిత్రంగా కలుగుతుం టాయి. జరిగే వాటికిని అనుకొనేవాటికిని యెక్కడా సంబంధం ఉండదు. మనసులో ఒకటి చెప్పాలనుకుంటాడు కాని తనకు తెలియ కుండానే యింకొకటి చెబుతాడు. ప్రస్తుతం వేణు పరిస్థితి కూడా అంతే అయింది. అసలు మానవుని ప్రకృతి నైజ్యమే అంతేనేమో!

రైలు వస్తుందని సూచనగా గంట కొట్టారు.

జనం అంతా ప్లాట్ ఫారం మీదకు చేరారు. యింతలో రైలు రొప్పుతూ రోజుతూ వచ్చి ప్లాట్‌ఫారం చూసి ఆగింది. యెక్కే జనం దిగే జనంతో ప్లాట్‌ఫారమ్ అంతా గందర గోళంగా తయారయింది. వేణు సెకండ్ క్లాస్ కంపార్టుకోసం చూశాడు. అది యెక్కడో చివర ఉన్నది. వేణు త్వరత్వరగా ఆ కంపార్టు మెంటు వైపు నడిచాడు.

గార్డ్ విజిల్ వేసి పచ్చలైటు ఊపాడు.

సెకండ్ క్లాస్ కంపార్టుమెంటు అనే గాని దాంట్లో ఒక్క లైటు గూడా లేదు. అంతా గాఢాంధకారం. దాన్ని చూసేవారుండరూ

...నారాయణుడు బయలుదేరుతున్న రైలును చూసి వేణు ఒక్క ఉదుటున సెకండ్ క్లాస్ కంపార్టుమెంటు యెక్కాడు. ... లోనే ... కుంటూ కళ్లు వెతుకుతూ కూలబడ్డాడు ... సిపోయిన వేణు క్లాసులోనే నిద్రలో ... గిపోయ్యాడు.

...యింటలో యేదో స్వగ్గ సంకరగోళం ... కుతున్నట్లు వినిపించింది వేణుకు. ... ప్పిందేమోనని ఉల్క్కిపడి లేచాడు.

ఎగ్ర్రటి వెలుగు కాంతిగా మెరుస్తున్నాయి ... ఎదురుగా పోలీస్ ఇన్‌స్పెక్టర్, కానిస్టే ... లు నుంచొని ఉన్నారు. భయపడుతూనే ... పోలీసుల కళ్ళల్లోకి చూసి ప్రక్క బెర్తు ... మీద చూశాడు. ఆశ్చర్యం! ... కపుడు ... యెవరిదో శవం.


'... ఆ శవం సంగతి యేమీ తెలియనట్టు ... మొహం పెట్టుకున్నాడు' వేణు

యింతలో ... 'వీడు పాత దొంగ సార్! యింతకుముందు ఒక దొంగతనం కేసులో సంవత్సరం శిక్ష విధించారు' అని అన్నాడు.

పోలీసులు వేణు చేతికి బేడీలు తగిలించారు. కోర్టులో కేసు విచారణ సాగింది.

'ఆ శవం యింతకుముందు వేణు గుమాస్తాగా పనిచేసిన సేట్ గోవిందదాస్‌ది. వేణు, ఆ సేటు తనను సంవత్సరం జైలుకు పంపాడనే పాత కక్షమీద హత్య చేశాడని, అదీకాక వేణు సెకండ్ క్లాస్‌లోనే ఆ ప్రక్క బెర్తుమీద ఉండడం కేసును దృఢపరుస్తున్నాయని పోలీసులు ఆరోపించారు. వేణు అసహాయుడుగా బోనులో నుంచున్నాడు. కోర్టువారు వేణుకు ఏడు సంవత్సరాలు కఠిన శిక్ష విధించారు.

'కలకత్తానుండి విలువైన వజ్రాలను తీసికు వస్తున్న సేట్ గోవిందదాస్‌ను రాజమండ్రీ స్టేషన్‌కు ముందు స్టేషన్‌లో హత్యచేసి వజ్రాలు యెత్తుకుపోయిన దొంగల మురా ఉదంతం మాత్రం తెర వెనుకే ఉండిపోయింది.



# దేవుడు

(9 వ పేజీ తరువాయి)

'అమ్మగారెప్పుడు వస్తారిక్కడికి?' ఈ ఒక్క ప్రశ్నే ... మొగసుగో ... రకరకాల రూపాలతో కిరుకుంతోంది.

◆ ◆ ◆

రెండు నెలల క్రితం మంగళసూత్రం ధరించిన అనూరాధ పెళ్ళినాటి మధురానుభవాలన్నిటినీ ... గుర్తు చేసుకుంటూ మనసులోనే ... అనుభూతిని పొందుతూంటుంది. ... కంపెట్టుకున్నా, పూజచేస్తున్నా, పడుకుని ఉన్నా, పని చేస్తున్నా అన్ని వేళలలోనూ పెళ్ళిలో జరిగిన సంఘటనలే ఆమెకు గుర్తొస్తూంటే ... రసగాలనే ... రధ్యానంలో ... డిపోతూంటుంది.

ఆవేళ... ఆయన తనను ఓడించటానికై ఎంత తహతహ పడ్డారు! బిందెలోని నీళ్ళలో బంగారం ఉంగరం, తన కాలిమెట్టెని యిద్దర్నీ తియ్యమని చెప్పి 'ఎవరు గెలుస్తారో' అనుకుంటూ చుట్టూ తమ యిద్దరివైపే చూస్తూ కూర్చున్నారు అందరూ. చెయ్యిపెట్టిన వెంటనే ఉంగరమే దొరికింది తనకు. వెంటనే తీద్దామనుకునేలోపలే ఎడమ చేతితో తన చేతిని నొక్కిపట్టేసి బిందెలోపలే తన చేతిలోని ఉంగరాన్ని లాగేసుకున్నారు!

'ఏమిటే అంత అన్యాయం?' పరిహాసంగా అంటున్నట్లుగానే నిలదీసిన తమవైపు వాళ్ళకు ఆయన చెప్పిన సమాధానం' చేతనైతే మీ అమ్మాయినీ తియ్యమనండీ' అని.

ఎంత సౌజన్యం! 'ఆయన చేతి వ్రేళ్ళతో పోటీపడి ఓడిపోయిన తన వేళ్ళను చూసుకుంటూ చాలాసేపు ఏవేవో ఊహాలలో తేలిపోయిందామె.

ఫొటో తీస్తున్నారు... జేపువ్వుల టెర్లిన్ చీర ఆదరా బాదరాగా కట్టుకుని స్టూడియోకి వచ్చేసిందేమో పువ్వులన్నీ కుచ్చెళ్ళలోపలే ఉండిపోయాయి. ఆ విషయం తను గమనించనేలేదు. 'అదేమిటి అలా కట్టుకున్నావ్ చీర లోపలికి వెళ్ళి సరిగా కట్టుకురా?' అన్నారు? సిగ్గు ముంచుకొచ్చేసింది. తన సంతగా గమనిస్తున్నారన్నమాట ఆయన?

ఎలాగో లోపలికి వెళ్ళి చీర బాగా కట్టుకుని వచ్చి నిల్చుంది. పమిట క్రింద పడిపోయిన నెక్లెసును స్వహస్తాలతోనే పైకితీసి సర్దుతున్న ఆయన చూపు చూస్తుంటే 'బొత్తిగా సిగ్గంటే ఏమిటో తెలియనట్లుంది ఈ మనిషికి' అనుకుంది. కానీ ... ఆయన సర్దుతూంటే ఎంతో సంతృప్తి పడిపోయింది పమిట క్రింద ఉన్న తన హృదయం. మెడలో ఉన్న నెక్లెసు నోమాటు తడిమి చూసుకుంటూ తృప్తిగా నిట్టూర్చింది అనూరాధ.

సత్యన్నారాయణస్వామి వ్రతపూజ చేస్తున్నారు నూతన వధూవరులిద్దరూ. ఆధునిక ఫ్యాషన్‌లో కట్టబడ్డ ఆ మేడ అచ్చం దేవేంద్ర భవనంలానే అనిపించింది. అనూరాధ మనసు ఒక ప్రక్క సంతోషంతోనూ, మరొక ప్రక్క సంకోచంతోనూ నిండిపోయింది. ... ధ్యానంగానే భగవంతుడి పాదాలపై పుష్పాలు సమర్పిస్తోంది. 'ఏమిటా సంధ్యానం!' ... అలా నవ్వుతూ అడుగుతూంటే ఉలిక్కిపడింది తను! ధ్యాస పూజపై మళ్ళించి పూర్తిగామ్య ... బాగా జాగ్రత్తగా చేసింది. ... లేస్తుండగా తనవైపు చూసి ఆయన నవ్విన నవ్వులో ఎంతో మెప్పుదల దాగిఉన్నట్లుగా అనిపించింది!.

తీరా యింతలోనే వచ్చేసరికి మళ్ళీ అదే ఆలోచన! ఆయన ప్రక్కన కూర్చుని భోంచేస్తున్నా మనసంతా ఎక్కడో ఉండిపోయింది!

'అదేమిటీ? బొత్తిగా అబ్సెంట్ మైండెడ్‌లా ఉన్నావే?' హేళనగా అంటున్న మాటలు అర్థంకాక ఒక్కసారి ఆయన మొహంలోకి చూసి చటుక్కున కళ్లు దించుకుంది.